www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య


తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| తెలంగాణ TELANGANA | సంపుటి : 1 VOLUME : 1 | సంచిక : 269 ISSUE : 268 | మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 TUESDAY, FEBRUARY 23, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

జంట జలాశయాల్లో కాలుష్యంపై
## ఏం చేస్తున్నారు?

- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు
- అవుట్‌డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీపై
- హోర్డింగ్ యజమానుల అభ్యంతరాలను వినాలి
- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

2 లో..



## మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ ఎల్ మెంచో హతం

- మెక్సికో ఆర్మీ వెల్లడి
- మెక్సికో వ్యాప్తంగా ఎల్ మెంచో అనుచరులు హింసాత్మక ఘటన

2 లో..



అమెరికా దాడుల భయం..
## ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తం..

- తక్షణమే ఆదేశాన్ని వీడండి
- భారత పౌరులకు ఎంబసీ అడ్వయిజరీ

2 లో..

# ఉద్యోగులకు శుభవార్త



- నగదు రహిత వైద్యం • రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు త్వరలో అందుబాటులోకి..
- సర్కారు పచ్చజెండా.. కుటుంబసభ్యుల వివరాలతో ప్రతి ఉద్యోగికి, పింఛనుదారుకు హెల్త్ కార్డు
- 826 కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం
- 1998కి పెరగనున్న ప్రొసీజర్స్.. 24.21 లక్షల మందికి సేవలు
- దశలవారీగా పరిధిలోకి సింగరేణి, ఆర్టీసీ, ట్రాన్స్‌కో, జెన్‌కో ఉద్యోగులు..
- కార్పొరేట్, ఎం ప్యానెల్ ఆస్పత్రులతో చర్చలు
- ఉద్యోగుల నుంచి రూ.528 కోట్లు.. సర్కారు నుంచి అంతే జమ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

ఉద్యోగుల ఆరోగ్య పథకంలో భాగంగా వారికి నగదు రహిత వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈమేరకు సోమవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో.. ఎంప్లాయిస్ క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌కు ఆమోదముద్ర వేసింది. రాబోయే శాసనసభ సమావేశాలో సంబంధించిన వివరాలను అధికారికం గా ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించా యి. భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 826 ప్రైవేటు ఆస్పత్రు ల్లో నగదు రహిత వైద్య సేవలందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 7.14లక్షల సర్కారీ ఉద్యోగు లు, పింఛనర్ల వైద్యసేవలకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వనున్నారు. పెన్షనర్లు, డిపెండెంట్స్‌తో కలిపి మొత్తం 24.21 లక్షల మందికి ఈ సేవలు అందనున్నాయి. అలాగే వైద్యసేవల ప్రొసీజర్ల సంఖ్యను కూడా పెంచనున్నారు. వైద్యసేవలందించే విషయంలో కార్పొరేట్, ఇతర ఎంప్యానెల్ ఆస్పత్రులతో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సచివాలయంలో సమావేశం అయ్యారు. ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలుపై చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ సర్కారు ప్రత్యేకంగా డిజిటల్ హెల్త్ ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ఇవ్వనుంది. ఆ కార్డులో ఒక యూనిక్ నంబరు ఉంటుందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ఉద్యోగి హెల్త్ ఐడీ కార్డులో వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా నమోదు చేస్తారు. సర్కారీ గణాంకాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో 7.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ ఉన్నారు. ఈ ఐడీ కార్డుల వివరాలను ప్రభుత్వం 826 ప్రైవేటు నెట్‌వర్క్ ఆస్పత్రులకు అందిస్తుంది. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి /పెన్షనర్ ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ కార్డును మిగతా 2లో..

గౌరెల్లి ప్రాజెక్టుకి ప్రభుత్వం
## కట్టుబడి ఉంది

- త్వరలో పర్యావరణ అనుమతులు
- చట్టపరమైన అవంతారాలను అధిగమిస్తాం
- న్యాయపరమైన చిక్కుల పరిష్కారానికి ప్రక్రియ
- భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
- రైతులకు న్యాయపరమైన చెల్లింపులు..
- జూన్ 2కు ముందే భూసేకరణకు నిధులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో నిర్మించే ప్రాజెక్టులలో గౌరెలి ప్రాజెక్టు ముఖ్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. లక్షా6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులుతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడడంతో పనులు మందగించాయన్నారు. అయితే అటువంటి అవంతారాలను అధిగమించి త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన సుస్పష్టం చేశారు. సిద్దిపేట జిలా అక్కనపెట మండలంలోని గౌరెల్లో లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పురోగతిపై సోమవారం రోజున డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ సచివాలయంలో మంత్రి మిగతా 2లో..



గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా
## హైదరాబాద్

- డీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువత
- ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

2 లో..



పత్తి రైతులకు వారం రోజుల్లో బకాయిలు
## విడుదల చేయాలి

- జోగులాంబ గద్వాల్‌లో జరిగిన రైతు సంఘర్షణ సభలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్

2 లో..

రాహుల్ ప్రధాని అయితేనే
## రుగ్మతలకు పరిష్కారం

- దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది
- ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలి రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో మాట్లాడారు. ''కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి'' అన్న అంశంపై మిగతా 2లో..



## 25 నుంచి ఇంటర్ పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి
- సీసీ కెమెరా నీడలో పరీక్షా కేంద్రాలు
- పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలి
- ఐదు నిమిషాల ఆలస్యం నిబంధన లేదు
- ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణాదిత్య కీలక వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఈ పరీక్షల నిర్వహణపై ఇంటర్ బోర్డు సెక్రటరీ, ఐఏఎస్ అధికారి కృష్ణాదిత్య కీలక వివరాలను వెలడించారు. ఈ ఏడాది మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాబోతున్నారు. ఇందులో మొదటి సంవత్సరం నుంచి 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి



5,07,949 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1,495 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో మిగతా 2లో..

## వడగళ్ల వాన బీభత్సం

- జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల్లో ఈదురుగాలులు
- మిర్చితో సహా పలు పంటలకు తీవ్ర నష్టం
- విద్యుత్ సరఫరాకి అంతరాయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు(సోమవారం) అకస్మాత్తుగా భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపలి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిళగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది.

**కాళేశ్వరంలో వడగళ్ల వాన బీభత్సం..**

జయశంకర్ భూపాలపల్లి జిలా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రెతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

**సిద్దిపేట జిల్లాలో..**

సిద్దిపేట జిలాలోని చేర్యాల, కొమురవెళి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం మిగతా 2లో..

## నా పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదు

బిఆర్ఎస్ నేత కేటీఆర్



2 లో..

Page-2_Layout 1 2/24/2026 6:29 AM Page 1



సంపుటి : 1 సంచిక : 268 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 ||

# ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని ఎంప్యానెల్ ఆస్పత్రులకు వెళితే వారు సదరు ఉద్యోగి ఐడీని తమ దగ్గర నమోదు చేస్తారు. దాంతో వారి పూర్తి వివరాలు వెంటనే తెలుస్తాయి. తక్షణమే చికిత్సను ప్రారంభిస్తారు. ఆ 826 ప్రైవేటు ఆస్పత్రుల్లో 652 దవాఖానాలు.. వైద్యవిద్య సంచాలకుల ఎంప్యానెల్ జాబితాలో ఉండగా, 174 హస్పిటల్స్ ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల జాబితాలో ఉన్నాయి. ఇప్పటి దాకా ఉన్న విధానం ప్రకారం ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే డీఎంఈ గుర్తించిన అనుసంధాన ఆస్పత్రుల్లోనే ట్రీట్మెంట్ తీసుకోవాల్సివచ్చేది. అలాగే ముందుగా వైద్యానికయ్యే ఖర్చులన్నీ ఉద్యోగే భరించాలి. అనంతరం రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి. ఆ రీయింబర్స్‌మెంట్ డబ్బులు సంవత్సరాలైనా వచ్చేవి కావు. ఇప్పుడు.. డీఎంఈ గుర్తించిన అనుసంధాన ఆస్పత్రులతో పాటు ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల్లో సైతం ఉద్యోగులు నగదురహిత వైద్య సేవలు పొందే అవకాశం కల్పించారు.

మూల వేతనం నుంచి..

ప్రస్తుతం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కింద ఆస్పత్రుల్లో 1885 ప్రొసీజర్స్ అందుబాటులో ఉన్నాయి. డీఎంఈ పరిధిలోని ఆస్పత్రుల్లో మాత్రం 1998 రకాల ప్రొసీజర్స్ ఉన్నాయి. కొత్తగా తీసుకురాబోయే డీఎంఈ పరిధిలో అందిస్తున్న 1998 రకాల ప్రొసీజర్స్‌నూ అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే ప్రతి నెలా ఉద్యోగుల మూలవేతనం నుంచి 1.5 శాతం మొత్తాన్ని కట్ చేస్తారు. అలాగే పెన్షనర్స్ నుంచి కూడా. ప్రభుత్వం నుంచి అంతే మొత్తం ట్రస్ట్ కేర్‌కు జమ అవుతుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి వచ్చే మొత్తం ఏటా రూ.1056 కోట్లు అవుతుంది. కాగా ట్రస్ట్ కేర్ చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారు. అలాగే ఉద్యోగుల నుంచి ఆరుగురు, పెన్షనర్స్ నుంచి ఇద్దరు ట్రస్ట్‌లో సభ్యులుగా ఉంటారని వైద్యవర్గాలు పేర్కొన్నాయి. అలాగే ట్రస్టు నుంచి ఒకరు సభ్యుడిగా వ్యవహరిస్తారు.

భవిష్యత్‌లో వారు కూడా...

ప్రస్తుతం స్కీమ్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షనర్స్ ఉన్నారు. సింగరేణి ఉద్యోగులతో పాటు ఆర్టీసీ, జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగులు దీని పరిధిలో లేరు. పోలీసులు ఆరోగ్య భద్రత స్కీమ్ కింద వైద్య సేవలు పొందుతున్నారు. అయితే.. తాజా హెల్త్ స్కీమ్‌లో పోలీసులను చేరుస్తున్నారు. ఆ తర్వాత దశలవారీగా సింగరేణి, ఆర్టీసీ, జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగులను ఈ పథకం పరిధిలోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## రాహుల్ ప్రధాని అయితేనే
# రుగ్మతలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారు అని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదు అన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు. దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బిజెపి కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు

## పత్తి రైతులకు
## వారం రోజుల్లో బకాయిలు
# విడుదల చేయాలి

గద్వాల జోగులాంబ, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:



కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టింది. ప్రజల కోసం కొత్త ఆయుధాన్ని సిద్ధం చేస్తున్న.. ఆ ఆయుధం మీ చేతిలో రాజకీయ అస్త్రమవుతది. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడుదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని జాగృతి అధినేత కవిత అన్నారు. జోగులాంబ గద్వాల్ లో జరిగిన రైతు సంఘర్షణ సభ లో ఆమె మాట్లాడారు. నడిగడ్డ సీడ్ పత్తి రైతులకు వారంలోగా బకాయిలు చెల్లించాలి. లేదంటే రైతులందరితో కలిసి గద్వాల్ దీక్ష చేపడతాం. తుమ్మిళ్ళ, నెట్టింపాడు పనులు చూసి నత్తలు కూడా సిగ్గుపడుతున్నాయి. నడిగడ్డ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసింది. కాంగ్రెస్ కూడా అన్యాయం చేస్తోంది. రైతుల గురించి నిలదీసే కొత్త రక్తాన్ని ప్రోత్సహించాలని కోరుతున్నానని అన్నారు. నాగర్ కర్నూల్ లో కూలం పేరుతో దూషించి కొట్టటంతో రెండు నెలల చిన్నారి చనిపోయింది. ఈ సంఘటన చాలా బాధ కలిగించింది. పాప మృతికి సంతాపంగా మౌనం పాటిద్దాం. ఇలాంటి కుల వివక్ష మన తెలంగాణలో ఉండకూడదు. జోగులాంబ అమ్మవారంటే నాకు చాలా సెంటిమెంట్ ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ కీలకమైన కార్యక్రమమైనా ఉత్తర తెలంగాణ నుంచి ప్రారంభమయ్యేది. కానీ జాగృతి తరఫున భవిష్యత్ లో ఏ కార్యక్రమం జరిగిన సరే జోగులాంబ గద్వాల్ నుంచే ప్రారంభిస్తాం. ఎందుకంటే నడిగడ్డ ప్రజలు నీతి, నియత్ ఉన్న మంచివాళ్లు. అలాంటి ప్రజల నుంచి గడ్డ నుంచి ఏ కార్యక్రమం మొదలు పెట్టిన సరే అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు. మహిళలు లేకుండా ఏ పంట కూడా చేతికి రాదు. కుటుంబాన్ని వదిలి కన్న బిడ్డ మాదిరిగా పంటను చూసుకుంటారు మహిళలు. ఇక్కడి సీడ్ పత్తి విత్తనమే దేశం మొత్తం వెళ్తుంది. కానీ కంపెనీలు మాత్రం ప్రజలను నిమిష, నిమిషానికి వేధిస్తున్నారు. మీ కష్టాన్ని వాళ్ల దగ్గర పెడుతున్నారు. కానీ మీకు డబ్బులు మాత్రం రావటం లేదు. బకాయిలు చెల్లిస్తామంటూ కలెక్టర్ ముందు చెప్పిన సరే ఆ తర్వాత ఇవ్వటం లేదు. సీడ్ పత్తి రైతులకు వారం రోజులో బకాయిలు విడుదల చేయాలి. లేదంటే తెలంగాణలో రైతులందరితో కలిసి ఈ ప్రాంతంలో దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. అందరూ కూడా ఇద్దరు అన్నలకు భయపడుతారు. ఒకటి అడవిలో అన్నకు, రెండోది రైతన్నకు. కానీ ఓ వైపు అడవిలో అన్నలను అత్యంత అమానవీయంగా చంపేస్తున్నారు. రైతన్నను కూడా దారుణంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

## జంట జలాశయాల్లో కాలుష్యంపై
# ఏం చేస్తున్నారు?

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

దశాబ్దాలుగా హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు తాగునీటి అవసరాలను తీరుస్తున్న జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లలోకి పారిశ్రామిక వ్యర్థ జలాలు, కలుషిత నీరు చేరకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈమేరకు కౌంటరు దాఖలు చేయాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్, నీటిపారుదల శాఖల ముఖ్యకార్యదర్శులు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, హైదరాబాద్ జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులకు నోటీసులు జారీచేసింది. జంట జలాశయాలు కాలుష్య కాసారాలుగా మారుతున్నాయంటూ పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ పిటిషన్‌పై సోమవారం చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణను మార్చి 26కు వాయిదా వేసింది.

# గౌరెల్లి ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం ప్రభాకర్ తో కలసి ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్య దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇ. ఎన్.సి జెనరల్ రమేష్ బాబు లతో పాటు కరీంనగర్, హనుమకొండ,సిద్దిపేట జిలాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. వరద కాలువ ద్వారా వచ్చే నీటితో సిద్దిపేట జిల్లా అక్కనపేట మండలం గౌరెల్లి గ్రామంలో 1.41 టి.యెం.సిల నీటితో ఈ రిజర్వాయర్ నిర్మాణం ప్రతిపాదించగా అంచనాలు సవరించి 8.23 టి.యం.సి ల సామర్థ్యానికి పెంచి అదనపు ఆయాకట్టు సేద్యంలోకి తేవాలి అన్నది రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి సవరించిన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు పెట్టమన్నారు. అయితే అదే సమయంలో భూసేకరణ విషయంలో రైతులకు అందించే చెల్లింపులు న్యాయబద్ధంగా ఉండడంతో పాటు సకాలంలో నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన వెలడించారు. గౌరెలి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణకు అవసరమైన నిధులను జూన్ 2 ముందే విడుదల చేస్తామని అందుకు సంబంధించిన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయలని ఆయన కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిలాల కలెక్టర్లను ఆదేశించారు. న్యాయపరమైన అంశాలను ఎదుర్కొంటున్న గౌరెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన కేసు మరో రెండు రోజుల్లో విచారణకు రానున్న సందర్భంలో చిక్కులను అధిగమించెందుకు అవసరమైన వ్యూహం తో సిద్దంగా ఉండాలని సమీక్షలో పాల్గొన్న అడ్వకేట్ జెనరల్ ను ఆయన ఆదేశించారు. అనేక అవాంతరాలతో అర్ధాంతరంగా నిలిచి పోయిన గౌరెలి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్నివైపులా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇక పై నిధుల కేటాయింపులలో కుడా ఎటువంటి అలసత్వానికి అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇదే సమీక్షలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిరంతరం ఒత్తిడి పెంచుతున్నామని అందుకు సంబంధించిన భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్దేశించిన రీతిలో దేవాదుల,గౌరెల్లి తో సహా నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను పూర్తి చేయాలన్నారు. పట్టణీకరణ వేగవంతంగా పెరుగుతున్న నేపద్యంలో భూముల ధరలు పెరగడంతో రైతులు పెద్ద మొత్తంలో నష్టపరిహారం కోరుకుంటున్నారని అందుకు సంబంధించిన విధాన నిర్ణయాలు న్యాయపరంగా తీసుకోవాలని సూచించారు. గౌరెలి ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాథ్ కు సూచించారు.

# 25 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

404 ప్రభుత్వ కళాశాలలు, 221 ఎయిడెడ్ కాలేజీలు, 863 ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో పాటు 7 ఇతర విద్యా సంస్థలను సెంటరుగా ఎంపిక చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిలాల్లో ప్రైవేట్ కాలేజీలో అధికంగా సెంటరు ఉండగా, మిగిలిన జిల్లాల్లో ఎక్కువగా ప్రభుత్వ కళాశాలలనే ప్రాధాన్యతలోకి తీసుకున్నారు. మాస్ కాపీయింగ్కు ఏమాత్రం అవకాశం లేకుండా దాదాపు 30 వేల సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించబోతున్నామని, ప్రతి సెంటర్కి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణాదిత్య తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఆయన సూచించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని... కానీ, ఆ ఆందోళన వల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని, అందుకే నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల వరకు ఎట్టి పరిస్థితులలోనూ విద్యార్థులను బయటకు పంపమని, పరీక్షా పత్రాలను కూడా అప్పటి వరకు బయటకు తీసుకెళ్ల కూడదని చెప్పారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు లేదా మాల్ ప్రాక్టీస్ జరిగితే నిర్ణయం తీసుకోవడానికి ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.ఇక హాల్ టికెట విషయంలో తలెత్తిన వివాదాలపై కూడా ఆయన స్పష్టతనిచ్చారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా, అందరికీ హాల్ టికెటు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు కూడా ఇప్పటికే హాల్ టికెటు జారీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 28,500 మంది ఇన్విజిలేటరు విధులో ఉంటారని, విద్యుత్, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు కృష్ణాదిత్య వెల్లడించారు.

# మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ ఎల్ మెంచో హతం

మెక్సికో, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

మెక్సికోలో మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో రూబెన్ ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో హతమయ్యాడు. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో మెంచోను మట్టుబెట్టినట్లు మెక్సికో ఆర్మీ వెల్లడించింది. అయితే ఈ ఘటన మెక్సికో వ్యాప్తంగా హింసాత్మక ఘటనలకు తెరలేపింది. ఎల్ మెంచో అనుచరులు దేశంలోని పలు రాష్ట్రాల్లో హింసకు పాల్పడ్డారు. వాహనాలను, దుకాణ సముదాయాలను తగులబెట్టారు.కాగా, 59 ఏళ్ళ ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం ఆదివారం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. అమెరికా నిఘావర్గాల సమాచారం మేరకు జాలిస్కో రాష్ట్రంలోని తపాల్ప పట్టణంలో అతడు దాగి ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో మెంచో అనుచరులు సైనికులపై కాల్పులకు పాల్పడ్డారు. దాంతో సైన్యం ఎదురుదాడి చేసింది. ఈ భీకర ఆపరేషన్‌లో మెంచో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సైనికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయాన్ని మెక్సికో సైన్యం వెల్లడించింది.మెక్సికో సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో ఎల్ మెంచోతోపాటు అతడి ముఠాకు చెందిన మరో ఆరుగురు కూడా మరణించినట్లు అధికారులు తెలిపారు. అయితే మెంచోను అంతం చేయడానికి ప్రతీకారంగా అతడి అనుచరులు మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పలు ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులకు నిప్పంటించారు. ఆందోళనలను అణిచివేసేందుకు సైన్యం బలగాలను భారీగా మోహరించింది. దాంతో మెక్సికోలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.కాగా, ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూ జనరేషన్ కార్టెల్ (CJNG) అనే మాదకద్రవ్యాల ముఠాను స్థాపించాడు. దానిద్వారా దశాబ్ద కాలంలో మెక్సికోలోనే అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రవాణాదారుగా ఎదిగాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.136 కోట్లు) రివార్డు ప్రకటించింది. ఇదిలావుంటే ఎల్ మెంచోను అంతమొందించడంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ స్పందించారు.ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందని తెలిపారు.

## అమెరికా దాడుల భయం..

న్యూఢిల్లీ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది.'ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి' అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో పేర్కొన్నది.అలాగే తాజా పరిణామాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది.

# గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా 'హైదరాబాద్'

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అందుకోసం... పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాటాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్డ్ ఫోర్డ్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గోబల్ కేపబిలిటీ సెంటరు(జీసీసీ) సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, డాజన్, వాన్‌గార్డ్, ఎలీ లిలీ, హెచ్ సీఏ హెల్త్ కేర్, సిటిజన్స్ బ్యాంక్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటరుగా మార్చేలా అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పారదర్శక పాలన, సమర్థవంతమైన నాయకత్వం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, ఆధునిక డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి తదితర అంశాలు హార్ట్ ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా ఎంచుకునేందుకు దోహదపడుతున్నాయన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ కార్యాలయం యూఎస్ లోని హార్ట్ ఫోర్డ్, చికాగో, షార్లెట్, కొలంబస్ లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పని చేస్తూ... ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ పై దృష్టి సారిస్తూ 'ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్ హబ్ ' గా పని చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

# నా పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదు: కేటీఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 23:

నా పేరుతో కొందరు సంస్థలు ఏర్పాటు చేసిన విషయంపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని కెటిఆర్ స్పష్టం చేశారు. ఎవరైనా పని చేయాలనుకుంటే బిఆర్ఎస్‌తో కలిసి పని చేయాలని.. తన పేరుతో సంస్థలు ఏర్పాటు చేసేందుకు మాత్రం అనుమతి లేదని పేర్కొన్నారు. ఇలాంటి సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదన్నారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలు వెంటనే ఆపాలని తెలిపారు. తనపై అభిమానం ఉంటే బిఆర్ఎస్‌తో కలిసి పని చేయవచ్చని పిలుపునిచ్చారు.

# వడగళ్ల వాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కురిసింది. గాలుల తీవ్ర తకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైరు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు.






# రెండు నెలల రజక పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

- గ్రామ సర్పంచును వెంటనే అరెస్టు చేయాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులు సస్పెండ్ చేయాలి
- వడ్డెబోయిన వెంకటేష్
- రాష్ట్ర సహాయ కార్యదర్శి
- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

**యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 23 వార్తా వేదిక సూర్య**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రైతుబజార్ ఎదురుగా సంఘం ఆధ్వర్యంలో,, నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం రోజున మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపలకి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు.కుటుంబ సభ్యులు మాపై దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాలపై పడి దండం పెట్టారు. కీర్తి తన రెండు నెలల బిడ్డను పెత్తందారు శ్రీనివాసరెడ్డి కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. దీనితో ఆ బిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడం జరిగింది. ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని అన్నారు. ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదని అన్నారు. దోషులను కఠినంగా శిక్షించకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని, పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రజకులపై దాడులను ఇలాంటి అరాచకాలను ఆపేందుకు రజకులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని,ఈ సందర్భం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు నెమలి కరుణాకర్, ఐతరాజ కిష్టయ్య, సంఘం మండల నాయకులు ముదిగొండ నరేష్, మరిపెల్లి కిష్టయ్య, వడ్డెబోయిన స్వప్న,ఎల్లంల అనుష, కంబాలపల్లి యాదయ్య, మరిపెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం తెలంగాణ ఉద్యమ నాయకులు గడ్డమీది పరశురాములు గౌడ్ అలియాస్ కేసీఆర్

**స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన కుటుంబాలకు న్యాయం చేకూరుతుందని వెల్లడి**

**గుండాల వార్తవేదిక సూర్య ఫిబ్రవరి 23 సోమవారం :**



తెలంగాణ ఉద్యమానికి అంకిత భావంతో పనిచేసిన నాయకులు (గడ్డమీది పరశురాములు గౌడ్ అలియాస్ కేసీఆర్) హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన కుటుంబాలకు న్యాయం జరిగే దిశగా ఇది కీలకమైన అడుగని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు ఎదుర్కొన్న కష్టాలు, నిరీక్షణలకు ఇప్పుడు న్యాయ పరమైన గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.తెలంగాణ సాధనలో ముందుండి పోరాడిన ఉద్యమకా రులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేయ ండం ఉద్యమ స్ఫూర్తికి న్యాయం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.పిటిషనర్ల తరఫున లాయర్ కరుణాకర్ రెడ్డి వాదనలు వినిపించగా, కోర్టు ఉద్యమకారుల పక్షాన తీర్పు ఇచ్చింది. అభయహస్తం స్కీమ్ కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి 8 వారాల్లో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తీర్పు తెలంగాణ ఉద్యమంలో భాగమైన వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తుందని కేసీఆర్ అన్నారు.స్వరాష్ట్ర సాధన కోసం జీవితాలను పణంగా పెట్టిన ఉద్యమకారుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపో లేమని, వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు అమలుతో ఉద్యమ కుటుంబాలకు న్యాయం జరిగి, తెలంగా ణ ఆత్మగౌరవం మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## చందపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలవిష్కరణకు ఆహ్వానం

**మోటకొండూరు /వార్త వేధిక సూర్య :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహాలను మార్చ్ 15వ తారీకు ఆదివారం రోజున ఆవిష్కరణ కార్యక్రమం విగ్రహ దాతలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, కార్యదర్శి శశిధర్ రెడ్డి, పాలక వర్గం సభ్యులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను రాగిరి రితీష్, జ్ఞానేశ్వర్, లు అందజేశారు. అనంతరం గ్రామంలోని పెద్దలకు, వివిధ కుల సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కి.శే. వందేపల్లి ఎల్లయ్య, రాజయ్య, పెద్ద గండయ్య మరియు చిన్న గండయ్యల కుమారులు వందేపల్లి రాంచందర్ (రాగిరి), అంజయ్య, వీరస్వామి, యాదగిరి, నాగేష్, శంకర్, రితీష్, రాజా, జ్ఞానేష్ మా కుటుంబ సభ్యులంత కలిసి గ్రామ ప్రజలు, పెద్దలందరి సహకారంతో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని, మార్చ్ 15వ తారీకు ఆదివారం రోజున ఆవిష్కరణ కార్యక్రమనికి, పంచాయతీ పాలకవర్గం మరియు సిబ్బంది, గ్రామ ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాగర్, సంజీవ, మంజుల, నాగరాజు, జ్యోతి, సబిత, పంచాయతీ సిబ్బంది పరమేశ్, లక్ష్మీ నర్సయ్య, గణేష్, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమంలో దుస్తుల పంపిణీ

**ఉదయ్ టైలర్ ఉచితంగా కుట్టిన దుస్తులను**

**రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ చేతుల మీదుగా అందజేత**

**జడ్చర్ల/వార్త వేధిక సూర్య :**

జడ్చర్ల పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జల్లి ఉదయ్ కుమార్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద దివ్యాంగుల అనాధ పిల్లలకు సామాజిక సేవలో భాగంగా జీవన భృతిగానున్న కుట్టు మిషన్ తో జీవనం కొనసాగిస్తూ తన వంతు ఆర్థికంగా చేయలేనిది తన వృత్తి పరంగా నయ పైసా తీసుకోకుండా ఉచితంగా బట్టలు కుట్టిస్తున్న విషయం సోషల్ మీడియా వాట్సాప్ ద్వారా స్పందించిన వనపర్తి వస్త్రధాత డి -హబ్ ఉచిత కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ వారు పొలిశెట్టి అనుసుయమ్మ కుటుంబ సభ్యులు టైలర్ ఉదయ్ కుమార్ ను సంప్రదించి వస్త్ర దానం చేయడంతో ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదేపల్లి లోని శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమంలోని డెబై మంది పైగా ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమానికి అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ హాజరయ్యారు వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.వారు మాట్లాడుతూ నేటి యువత రెడ్ హెడ్ తరం దుస్తులు ధరించడంతో కుట్టు మిషన్ దారులు జీవన మనుగడను కష్టకాలంతో జీవిస్తున్న తరుణంలో ఉదయ్ కుమార్ సేవ భావంతో తన వృత్తి ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా అభినందనీయం అన్నారు.గౌరవ అతిథిగా తెలంగాణ ఆర్గాన్ బాడీ డొనేషన్ సంఘం అధ్యక్షుడు రామచంద్ర రావు,ఆశ్రమ ఫౌండర్ చిట్టనూరి ఈశ్వర్, రామకృష్ణ,రాములు తదితరులు పాల్గొన్నారు.





## అంగడి బజార్ నిర్మిస్తున్న సీసీ రోడ్డును ప్రాథమికోన్నత వరకు పొడిగించి వేయాలి



**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**

మోత్కూరుమున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ లో నిర్మిస్తున్న సీసీ రోడ్డును ప్రాథమికోన్నత పాఠశాల వరకు వేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం పాత బస్టాండ్ నుండి నిర్మిస్తున్న సీసీ రోడ్డు మున్సిపల్ మంచి నీటి సంప్ (అవిశెట్టి ముత్యాలు ఇంటి వరకు) వరకు వేసి గతంలో వదిలేసిన ముత్యాలమ్మ గుడి (వడ్డెర కాలనీ) రోడ్డుకు లింక్ చేస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల అవతలి వరకు నివాస గృహాలు ఉన్నాయని, ఈ పాఠశాల ఎదురు గల్లీ సీసీ రోడ్డు మెయిన్ రోడ్డుకు కలపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల నూతన మున్సిపల్ పాలక వర్గానికి ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన చైర్మెన్,వైస్ చైర్మెన్ కౌన్సిలర్, అధికారులు స్పందించి సీసీ రోడ్డును ప్రాథమికోన్నత (ఎడ్ల బందయ్య ఇంటి వరకు) వరకైనా (సుమారు 50 ఫీట్ల వరకు) పొడిగించి సీసీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం



**(యాదాద్రి భువనగిరి బ్యూరో) ఫిబ్రవరి 23 వార్త వేదిక సూర్య**

జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన బడ్జెట్ 2026-27 సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ సిబ్బంది,జిల్లా ఉపసంచాలకులు వయోజన విద్య గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2026-27 బడ్జెట్ అంచనాలును ఆమోదించి పౌరసంచాలకులు శాఖ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించినారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం,జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపినారు. దీంతోపాటు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో దివ్యాంజన్ సెక్షన్ దివ్యాంగులకు కొరకు ప్రారంభించారు.

### యువ న్యాయవాదిని కులం పేరుతో దూషించి అవమానపరిచిన వారిని

# వెంటనే అరెస్ట్ చేయాలి

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి**



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :**

మోటకొండూరు మండలంలోని నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేశం, గ్రామస్తుడు పైళ్ల విఠల్ రెడ్డి లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసే వెంటనే అరెస్ట్ చేయాలనీ బీఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల కరుణాకర్ నీ సర్పంచ్ కులం పేరుతో దూషించాడని ఆరోపించారు. అనంతరం గ్రామస్తుడు విఠల్ రెడ్డి గ్రామ పంచాయతీ వద్దకు పిలిపించి కులం పేరుతో అవమానించడంతో పాటు సర్పంచ్ కాళ్లు మొక్కాలని ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనపై మోటకొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం ఫిబ్రవరి 18న డిఎస్పీ గ్రామానికి వచ్చి విచారణ పూర్తి చేసినప్పటికీ ఇంకా నిందితులను అరెస్ట్ చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. ఒక న్యాయవాదిగా పనిచేస్తున్న గ్రామ యువకుడిని కులం పేరుతో అవమానించడం అనేది కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాదని రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్లే అని ఇది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తీవ్రమైన నేరం అని అన్నారు. ఈ ఘటనను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు, వారికి చట్టపరమైన సహాయం న్యాయం అందే వరకు బహుజన సమాజ్ పార్టీ వారికి అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కొరబోయిన పాండు, జిల్లా కార్యదర్శి రాపోలు నర్సిరెడ్డి ,జిల్లా కోశాధికారి నాగరాజు, నాయకులు జహంగిర్ ,శ్రీకాంత్ ,సైదులు, బిక్షపతి ,సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహకారము

**రామన్నపేట:ఫిబ్రవరి 23(వార్తా వేదిక సూర్య)**

రామన్నపేట మండల పరిధిలోని శోభానాద్రిపురం గ్రామంలో డిసెంబర్ 28, 2025న బోడిగి నరేష్ గౌడ్ అకాల మరణం చెందారు. కుటుంబానికి ఆర్థికంగా తమవంతు సహాయముగా మిత్రులు, తన తోటి చదువుకున్న విద్యార్థులు 7వ తరగతి,10వ తరగతి (2005-06),ఇంటర్ బ్యాచ్, అందరూ కలిసి 63000 రూపాయలు వారి యొక్క పిల్లల పేరు మీద డిపాజిట్ చేశారు.



# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**బిబిబితుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**

**మోత్కూరు, ఫిబ్రవరి 23 ( వార్తా వేదిక సూర్య) :**



మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.సోమవారం మండలంలోని దాచారం గ్రామంలో రూ.10 లక్షల (ఎన్ ఆర్ ఈ జి ఎస్) నిధులతో చేపట్లనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సామేల్ శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ ,ఇందిరమ్మ క్యాంటీన్లకు ఓనర్లు చేయడంతో పాటు సోలార్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు మహిళ సంఘాల సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. .మహిళల ఆర్థికాభివృద్ధి కై రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దాచారం గ్రామంలో ఇప్పటికే 3.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు,మరో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొట్ల పేర్కొన్నారు. ఈ గ్రామానికి మొదటి విడతలో 21 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని , రెండో విడతలో మరో 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సామేల్ ప్రకటించారు. దాచారం నుండి పొడిచేడు వరకు బి టి రోడ్డు పనులు సైతం చేపడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ప్రారంభం. .**

**మండలంలోని దాచారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సామేల్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం, ఉపసర్పంచ్ భీమన బోయిన అయిలయ్య, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, తహశీల్దార్ పి.జ్యోతి, పంచాయతీ రాజ్ ఏ ఈ శివ, పంచాయతీ కార్యదర్శి బొడ్డు యాదగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ ఎం వెంకటేష్,, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**

## ప్రభుత్వ స్థలాలు అక్రమలకు పాలు పడితే కఠిన చర్యలు

**మునిసిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్**



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) ఫిబ్రవరి 23 వార్తా వేదిక సూర్య**

భువనగిరి పట్టణశీ లోని స్థానిక ఇండోర్ స్టేడియంలో అక్రమ లకు పాలు పడుతున్న భూమి ని భువనగిరి మున్సిపాల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ అట్టి నిర్మాణం ని కాపాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ప్రభుత్వ భూమి ని ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భువనగిరి ఎమ్మార్వో నాగిరెడ్డి మునిసిపల్ కమిషనర్ వార్డ్ కౌన్సిలర్ కర్ణాకర్ హిరకర్ శ్రీను అధికారులు వార్డ్ ప్రజలు పాల్గున్నారు.

వార్త వేదిక సూర్య
హైదరాబాద్ మంగళవారం, ఫిబ్రవరి 24, 2026

## మున్సిపల్ పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య)**
మోత్కూరు మున్సిపల్ కు ఇటీవల ఎన్నికైన నూతన పాలకవర్గానికి స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆ ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ మోత్కూరు మున్సిపల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కౌన్సిలర్లు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా లతో కౌన్సిలర్లు, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, బయ్యని రాజు, కోమటి మత్స్య గిరి , మందుల సురేష్, పురుగుల నర్సింహ్మా, గనగాని నర్సింహ్మా , పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల అంజయ్య, కోల శ్రీనివాస్ కురిమిళ్ళ రాములు గుండు శ్రీను, మెంట నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2నుంచి 10 వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
మార్చి 2నుంచి 10 వరకు స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ తెలిపారు. సోమవారం ఈ మేరకు అందుకు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ పాలకవర్గం, ఆలయ కమిటీ సభ్యులతో ఆ ఆలయ పరిధిలో కరపత్రాలను ఆవిష్కరించారు. 2న సాయంత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం, రాత్రి కామ దహనం, 3న హోలీ, 4న, గరుడ సేన, 5న హరికథ, 6న, రథోత్సవం, 7న సాంస్కృతిక కార్యక్రమాలు, 8న రాత్రి తెల్లవారుజామున అగ్నిగుండాలు 9న భజనలు ,10 ధోపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు , చెప్పారు ఈ బ్రహ్మోత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న. మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



**మోత్కూరు: ఫిబ్రవరి 23 ( వార్తా వేదిక సూర్య )**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీపర్ గా పనిచేసి ఆకాల మృతి చెందిన ఇట్టబోయిన లచ్చయ్య జ్ఞాపకార్థం పేరిట వారి సతీమణి మంగమ్మ సోమవారం సాయంత్రం ప్రత్యేక తరగతులు హాజరైన 9,10 తరగతి 120 విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవిందరా యుడు మాట్లాడుతూ లచ్చయ్య అంకిత భావంతో పనిచేశాడని, ఆయన జ్ఞాపకార్థం పేరిట స్నాక్స్ అందించిన ఆయన సతీమణి మంగమ్మను అభినందించారు. . ఈ కార్యక్రమంలో లచ్చయ్య, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతోష్‌కు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య ):**
మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బోనగిరి సంతోష్ ఇటీవల పంచా యతీ ఎన్నికల్లో వార్డు గెలుపొందడం పట్ల ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, బారాస గ్రామ నాయకుడు బందెల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు సంతోష్ ను యాదగిరి రెడ్డి, నరేష్ కు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతోష్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

## 26న వేలం పాట

**మోత్కూరు, ఫిబ్రవరి 23 ( వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని గతంలో బెల్లం పట్టివేత కేసులో సీజ్ చేసిన నాలుగు చక్రాల వాహనాన్ని ఈ నెల 26న ఎక్సైజ్ కార్యాలయంలో వేలం పాటు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వారు 10వేలు డిపాజిట్ అమౌంట్ ముందుగా చెల్లించిన తర్వాతనే వేలంలో పాల్గొనాలని కోరారు.





# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

- జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డిపిఆర్వో బాలేశ్వరికి వినతి పత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ

**మహేశ్వరం ఫిబ్రవరి 23 వార్త వేదిక సూర్య**
వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి రెట్టింపు కార్డులు ఇస్తామని ఉన్నవాటిలో కోతలు జీవో 252ని సవరించాలి. ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామక ప్రక్రియను నిలిపి వేయాలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలను ఉధృతం చేస్తాం జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి కి వినతి అందజేత టిడబ్ల్యూజెఎఫ్ రంగా రెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నాజిల్లా నలుమూలల నుంచి బారి సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు.రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, డెస్క్ జర్నలిస్ట్ లకు , వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు హాజరైయారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేడు ఉన్నవాటిలో ఎందుకు కోతలు విధిస్తుదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టులను ఉ ద్ధరిస్తున్నామని చెప్పుకుంటూ కొత్త జీవోలు తీసుకొచ్చి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ జర్నలిస్టులను ఏరి వేత పేరుతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం మున్సిపాలిటీ మండలలో పనిచేసే జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేసే వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జీఓ 252 సవరించాకే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. గణేష్, యం. సైదులు జిల్లా కలెక్టర్, డీపీఆర్వో లను డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టులు నష్ట పోతున్నార న్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కోతలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పనిచేసే జర్నలిస్టు అక్రిడేషన్ కార్డులు తప్ప మరి ఏవి కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను సైతం ఇవ్వకుండా ఏండ్ల పాటు పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానాల పాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మరోసారి వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డు లు వచ్చేలా జీవో ను సవరించిన తర్వాతే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని లేదంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ, డీపీఆర్వో లకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఎండి కాజా పాషా, జిల్లా డెస్క్ జర్నలిస్ట్ లు సంఘం రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, రాజేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, సుదర్శన్, మణి, నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతి, అంజి, శ్రీశేలం, శ్రీనివాస్, శివ, నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పల్లటి జగన్, రాఘవేందర్ గౌడ్, శంకర్, సురేందర్, నర్సింహా, భూచ్చన్న, భగవంతు, తడక నరసింహ, దానప్ప గారి చంద్రశేఖర్, నాగేష్, రాజేశ్వరి, జర్నలిస్ట్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీని సుందరీకరణ చేయడమే తమ ముందున్న లక్ష్యం

### ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
మోత్కూరు మున్సిపాలిటీని సుందరీకరణ చేయడమే తమ ముందున్న లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం నాడు ఇటీవల మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో 12, స్థానాలకు 8 స్థానాలను విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కాకముందు మోత్కూరు రోడ్లన్నీ అద్వానంగా ఉండేదని, తాను గెలిచిన ఏడాదిలోపే స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు 25 కోట్లతో సీసీ రోడ్లను నిర్మించానన్నారు. అసంపూర్తిగా ఉన్న రాజన్న గూడెం నుండి మోత్కూరు రోడ్డును త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బృందావన్ కాల్వ నుండి చెరువులోకి కొచ్చే నీరు మురుగు నీరుగా చేరి దోమలు ఈగలతో అక్కడి ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని త్వరలో మున్సిపల్ శాఖ మంత్రి గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోయి ఆ చెరువును మంచినీటిగా శుభ్రపరుస్తానని పేర్కొన్నారు. ఈ మున్సిపాలిటీలో 12 కౌన్సిలర్ స్థానాలకు 8స్థానాలు సంపూర్ణ మద్దతిచ్చిన మోత్కూరు ప్రజలకు, ఇక్కడ గెలుపునకు అన్ని విధాలుగా సంపూర్ణ సహకారాలు అందించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి సీతక్కకు కాంగ్రెస్ కు మిత్రపక్షమైన సిపిఐ నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. తాను ఇక్కడే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారని ఇక్కడి సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, సీసీ రోడ్లు, డ్రైనేజీలతో ఏలాంటి సమస్యలున్న మోత్కూరు అభివృద్ధి ధ్యేయంగా పాటుపడతానని రాష్ట్రంలోనే మోత్కూరు మున్సిపాలిటీని. అగ్ర భాగాన నిలుపుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ మున్సిపల్ చైర్మెన్ పీఠం ఎస్సీ మహిళకు కేటాయించినందున పేదకు కూలీ ,నాలీ చేసుకునే గడ్డం స్వప్న సోమ నర్సయ్య ను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపిక చేశామని, స్వప్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన వార్డుల లో పోటీ చేసిన అభ్యర్థులే ఆ వార్డులకు ఇంచార్జులుగా ఉంటారని తెలి పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ , పిఎసిఎస్ మాజీ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న , కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల రాములు, మొగుళ్ల అనురాధ,గనగాని శైలజ నర్సయ్య గౌడ్, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్ , మెంట రమణ నగేష్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుగుల. నర్సింహ్మా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ సమీర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ, మండల మహిళకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, ఉపాధ్యక్షులు మంగ, సోమ నర్సమ్మ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ మాజీ సర్పంచులు సుధగాని పాండు, తండ సత్తయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## మోత్కూరు పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, ఫిబ్రవరి 23 ( వార్తా వేదిక సూర్య ) :**
మోత్కూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న తో పాటు కౌన్సిలర్లను ఆయన అభినందించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ పట్టణంలోని పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను అభివృద్ధి ధ్యేయంగా పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఏలాంటి సమస్యలున్న ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం కూడా ప్రధానంగా సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు వీధి దీపాలు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని, సారించాలని కోరారు. బునాధి కాల్వ పనులను అతి త్వరగా పూర్తి చేసి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న , మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీని ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన ఎజెండా పలు అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించినట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 108 అంబులెన్స్‌లో అకస్మిక తనికి చేసిన మేనేజర్ జాన్ షాహిద్

**మహేశ్వరం ఫిబ్రవరి 23 వార్త వేదిక సూర్య**
మహేశ్వరం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో ఆకస్మిక తనిఖీ రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్,మండల కేంద్రంలో 108 అధికారులు తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఉద్యోగులకు సూచన చేస్తూతక్షణమే చేరుకోవాలి, మెడికల్ సాయం అందించాలని రోగుల పట్ల మర్యాదగా కలిగి ప్రవర్తించాలని రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ ఉద్యోగులకు సూచించారు,ఎమర్జెన్సీ మెడిసిన్ రోగికి ఎలా ఇస్తున్నారు అందుబాటులో ఉన్నాయా లేవా తర్వాత పరికరాలు పనితీరు ఎలా ఉంది అవి పని చేస్తున్నాయా లేదా వాటిని రోజువారి పర్యవేక్షిస్తున్నారా అని జిల్లా కోఆర్డినేటర్ రాజబాబు అడిగి తెలుసుకున్నారు ఇందులోమహేశ్వరం మండల ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భూపతి, పైలట్ బాలకృష్ణ పాల్గొన్నారు.




## రైతు భరోసా' నిధులు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
రైతు భరోసా' నిధులు విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న రుణమాఫీని పూర్తి చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ. 15 వేల పెట్టుబడి సాయం, 11 రకాల పంటలకు రూ. 500 బోనస్ హామీలను రెండేళ్లయినా అమలు చేయకపోవడం దారుణమన్నారు.





# సింహ వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చిన నారసింహుడు

**యాదగిరిగుట్ట, వార్త వేదిక సూర్య :**
ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన సోమవారం గోవర్ధనగిరిదారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య ఆరాధనల అనంతరం స్వామి వారిని అందంగా అలంకరించి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తూర్పు రాజగోపురం ఎదుట స్వామి వారిని అధిష్టింపజేసి ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో గోవర్ధనగిరిదారి విశిష్టతను వివరించారు. సాయంత్రం ఆరాధనల అనంతరం స్వామివారి సింహ వాహన సేవను వైభవంగా నిర్వహించారు. స్వామివారిని అందంగా అలంకరించి సింహ వాహనంపై అధిష్టింప జేసి ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మంగళవారం ఉదయం స్వామివారి జగన్మోహిని అలంకార సేవ సాయంత్రం ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ ఈవో ఐఏఎస్ భవాని శంకర్ ,ఉప ప్రధానార్చకులు మంగళగిరి నరసింహమూర్తి, శ్రీకాంత్ కుమార్ చార్యులు, అరుణ్ కుమార్ చార్యులు, మురళీ కుమార్ చార్యులు వినయ్ కుమార్ చార్యులు, డిఇఓ భాస్కర్ శర్మ ,ఏఈఓ గజవెల్లి రఘు ,సూపర్డెంట్ సీతారామాచార్యులు, ఇన్చార్జ్ చంద్రమౌళి, ఎస్పీఎఫ్ ఆర్ ఐ శేషగిరిరావు, ఎస్పీఎఫ్ ఎస్ఐ రవి ,ఏఎస్ఐలు రాజయ్య, సిబ్బంది రామ్మోహన్ రావు, సందీప్ రెడ్డి ,వీరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.సంత్ సేవలాల్ మహరాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ లంబాడా ,గిరజన జాతిలోని మూఢనమ్మకాలను పారద్రోలి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో రూపొందించిన రాజ్యాంగం, హక్కులు ,ప్రభుత్వ పథకాలను పేద, నిమ్న వర్గాలకు అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు .ఎస్టీ, బంజారాలకు సమాజ స్థితిగతులను తెలియజేశారని, సంత్ సేవాలాల్ నీతి,న్యాయం , ధర్మాన్ని పాటించాలన్న వారి మార్గదర్శకాలను ,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక గురువని, సేవ, ధర్మం సమ భావనలను బోధించారని, సత్సంగ్ ద్వారా సమాజాన్ని మంచి మార్గంలో పయనించేందుకు కృషి చేశారని అన్నారు.సమావేశానికి ప్రవీణ్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, లంబాడ హక్కుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్కు నాయక్,ఎరుకల సంఘం అధ్యక్ష్యులు నరసింహ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ ,తహసిల్దార్ పరశురాం ,కార్పొరేటర్లు దీప్లా నాయక్, నాగార్జున, రవి నాయక్, ఇతర లంబాడా సంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మేయర్ , డిప్యూటీ మేయర్, తదితరులు సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## కస్తాలలో ఉచిత మెగా వైద్యశిభిరం

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
నల్గొండ జిల్లా చందూరూ మండలం కస్తాల గ్రామంలో కీ.శే. బొమ్మరబోయిన మల్లయ్య 5 వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో కస్థాల మరియు పరిసర గ్రామాల ప్రజలకు కామినేని ఆసుపత్రి సహకారంతో సోమవారం ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరాన్ని బొమ్మరబోయిన మల్లయ్యా సతీమణి బొమ్మరబోయిన జయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జయమ్మ, ఆమె కుటుంబ సభ్యులు, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డాక్టర్.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ లు మాట్లాడుతూ గ్రామ, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసహాయం అందించాలనే ఉద్దేశంతో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్లోరోసిస్ ప్రాంతమైన నల్గొండ జిల్లా కస్థాల గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యసహాయం అందించాలని కీర్తిశేషులు బొమ్మరబోయిన మల్లయ్య జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ శిబిరంలో జనరల్ పిజిషన్, కంటివైద్యం, ఎముకల వైద్యం, దంత వైద్యం, నరాల వ్యాధి, గుండె సంబంధిత వైద్య నిపుణులు ఉచిత పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణి చేశారు, మరిన్ని వైద్యసేవలు అవసరమైన పక్షంలో కామినేని ఆసుపత్రి నార్కెట్పల్లిలో ట్రీట్మెంట్ అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ తోకల వెంకన్న, మండల విద్యాధికారి సుధాకరరెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.గణశ్యామ్, ఏంజియూ ఎన్.ఎస్.ఎస్, ఎన్.సీ.సీ కో ఆర్డినేటర్లు డా.మారం వెంకటరమణారెడ్డి, డా.మ్యాచెందర్, డా.రాజు, డా.ప్రవీణ్, కామినేని వైద్యులు డా.విష్ణుప్రియ, డా.మురళి, ప్రొఫెసర్ డా.శ్రీనివాస్, ప్రొఫెసర్ జ్యోతి, ఆనంద్, కుటుంబ సభ్యులు బొమ్మరబోయిన సైదులు, బొమ్మరబోయిన నాగార్జున, రమేష్ , రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పి రంగారెడ్డి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షులుగా కాలే మల్లేష్



**మైలర్ దేవ్ పల్లి, 23 ఫిబ్రవరి ( వార్త వేదిక సూర్య ) :**
సి ఆర్ పి రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాలే మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఎం. అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. శంకర్, కోశాధికారిగా పి. రమేష్, సలహాదారుగా ఎన్. రవీందర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కాలే మల్లేష్ మాట్లాడుతూ, సి ఆర్ పిల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి న్యాయమైన డిమాండ్లను తీసుకెళ్లి హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఐక్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి ఎస్. శంకర్ మాట్లాడుతూ, జిల్లాలోని సి ఆర్ పిల సమస్యలను సమగ్రంగా సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాన్ని పటిష్టం చేయడం తమ ప్రాధాన్యమని అన్నారు.కోశాధికారి పి. రమేష్ మాట్లాడుతూ, సంఘ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ సభ్యులకు మేలు చేకూరే విధంగా ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి కార్యక్రమం బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.నూతన కమిటీ సభ్యులంతా ఐక్యతతో పని చేసి సి ఆర్ పిల హక్కుల సాధనలో ముందుండాలని సంకల్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అగ్రకుల దాడికి బలైన పసిపాప మౌనికకు న్యాయం కోసం కొవ్వొత్తుల జ్వాలలు

- కుమ్మెరలో క్రూర ఘటనపై ఆగ్రహ జ్వాలలు • బేబీ మౌనికకు శివన్నగూడలో నివాళులు
- అమాయక శిశువు మృతి: సమాజాన్ని కదిలించిన కుమ్మెర ఘటనపై నిరసన ర్యాలీ
- మౌనిక మృతి పై మండిపడ్డ ప్రజలు న్యాయం కోసం కొవ్వొత్తుల ప్రదర్శన
- అగ్రకుల దురహంకారానికి బలి పసిపాప
- శివన్నగూడలో దీపాల నిరసన
- కుమ్మెర దారుణంపై ఖండనల వెల్లువ
- మౌనిక ఆత్మకు కొవ్వొత్తుల నివాళులు

**మర్రిగూడ 23 ఫిబ్రవరి (వార్తా వేదిక సూర్య )**
నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో అగ్రకుల రెడ్ల దాడిలో చాకలి కులానికి చెందిన రెండు నెలల పసిపాప బేబీ మౌనిక మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హృదయవిదారక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బిసి ఎస్సి ఎస్టి --జేఏసీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ శివన్నగూడ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ శాంతియుతంగా కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్నవారు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని పసిపాప మౌనికకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాపచారి రాజశేఖర్, సురేష్, రాజేష్, శివ, వెంకటేష్, మల్లెం కిరణ్, కొంపల్లి కిరణ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక నిర్దోషి పసిపాప అగ్రకుల దురహంకారానికి బలవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇలాంటి అమానవీయ ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమాజంలో మానవత్వం, సమానత్వం కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ఇలాంటి అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు.





## అగ్రవర్ణాల కులాలు చిన్న కులాలపై చేస్తున్న దాడిని వెంటనే ఆపేయాలి

**మాధగోని రాకేష్ గౌడ్**



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామంలో దళితులు చిన్న కులస్తులు అనే పేరుతోనే రజక జాతికి చెందిన రెండు నెలల పసిపాపని అతికిరాతకంగా చంపిన శ్రీనివాస్ రెడ్డిని వెంటనే కఠినంగా శిక్షించాలి అతన్ని సర్పంచ్ పదవి నుంచి తొలగించి శాశ్వత రాజకీయాల నుంచి బహిష్కరించాలని సాయం చేద్దాం వెలుగు నిద్దాం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో నిరసన ధర్నా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మాధగోన్ని రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.. అగ్రవర్ణాల కులాలు చిన్న కులాలపై చేస్తున్న దాడిని వెంటనే ఆపేయాలని తీవ్రంగా ఖండించారు. శ్రీనివాస్ రెడ్డిని వెంటనే శిక్షించాలి ఆయన్ని పదవి నుంచి తొలగించాలి ఆయన బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. వైస్ చైర్మన్ భూతరాజు శంకర్ మాట్లాడుతూ ఈ కుల అహంకారి శ్రీనివాస్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలి సర్పంచ్ పదవి నుంచి తొలగించి శాశ్వతంగా రాజకీయాల్లోంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆ కుటుంబానికి న్యాయం చెప్పకపోతే శ్రీనివాస్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మాధగోని రాకేష్ గౌడ్, వైస్ చైర్మన్ భూతరాజు శంకర్, ఆర్గనైజర్ రేఖల దిలీప్, ఎగ్జిక్యూటివ్ మేంబర్ బంగారు రవి వర్మ, శివ ప్రసాద్ కృష్ణ శ్రీకాంత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌లకు సన్మానం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 23 వార్తా వేదిక సూర్య**
చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డుకు చెందిన మెజారిటి నూతన కౌన్సిలర్ లు 13 వ కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్, 12 వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, 18 వ వార్డు బుడ్డ సురేష్, 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ లను సోమవారం రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొదుల యాదగిరి అధ్యక్షతన ఘనంగా సన్మాణించడం జరిగిందిగి... ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీ లనుండి గెలుపొందిన కౌన్సిలర్ లు మెజారిటి స్థానం లో రాంనగర్ కాలనీ 13 వ వార్డు కు చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు. అభివృద్ధిలో వెనుక బాటుకు గురైన 13 వ వార్డును కౌన్సిలర్ ల సహకారంతో అభివృద్ధి చేయాలని కోరారు. మునుముందు మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.





## గట్టుప్పలలో క్రశర్ మిషన్ లకు అనుమతి ఇవ్వొద్దు



**గట్టుప్పల, ఫిబ్రవరి23, వార్త వేదిక సూర్య:**
గట్టుపల గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 216. లో క్రశర్ మిషన్ ఏర్పాటుకు అనుమతులను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశమని గట్టుప్పల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం తెలిపారు.మండలం లో పత్తి పంటలు, పచ్చని వరి సెద్యం లో ముందు వరుసలో ఉందని మండలంలో దాదాపు 1000 కుటుంబాలు చేనేత పై జీవిస్తున్నాయని కాలుష్యం కారక పరిశ్రమల వళ్ళ ప్రజలు పశు పక్ష్యాదులు వాయు కాలుష్యం తో ఇబ్బందులు పడుతాయని అన్నారు.ఉప్పలగట్టుపైన గుడి విరభద్రుడు వున్నారని అట్టి ప్రాంతానికి అనుకోని వున్న నర్రి గుట్ట ను కూడా అభివృద్ధి చేయాలని కోరారు.కలిసిన వారిలో మంగ వెంకటేష్, మలిగే శ్రీశేలం,బండారు రాములు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులనుప్రభుత్వ ఉద్యోగులుకు శివసేన మద్దతు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 23 వార్తా వేదిక సూర్య**
తెలంగాణ శివసేన ఉద్ధవ్ బాల సాహెబ్ థాక్రే పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బాతరాజు వెంకటేష్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రభుత్వానికి యున్న చిత్త శుద్ధి తెలంగాణ ప్రభుత్వానికి లేకండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ప్రజా ఉద్యమాలు జరుగుతున్నా సమయంలో తెలంగాణ రాష్ట్రం రావాలని సకల జనులు సమ్మె చేస్తే అందులో అగ్ర భాగం ఆర్టీసీ కార్మికుల దేనని. ఆనాడు పార్లమెంటు లో సుష్మ స్వరాజ్ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క బస్సు తిరగడం లేదని.యువకులు ఆత్మసమరణం చేసుకుంటున్నారని. వెంటనే రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారాని అది కేవలం ఆర్టీసీ కార్మికుల సమ్మె వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి. ఆర్టీసీ నీ ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుచున్నాము. చలో సెక్రటేరియట్ 24 న తలపెట్టిన జేఏసీ ఆర్టీసీ వారికి శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ థాకరే). పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మహేష్ రాంపాక కార్యాలయ ప్రాముఖ్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై
# చర్యలు తీసుకోవాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టి పల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 23 వార్తా వేదిక సూర్య

భువనగిరి మున్సిపాలిటీలోని 26వ వార్డు బహార్ పేట దళితుల స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆఫీసులో గ్రీవెన్స్ డే రోజున 26 వార్డు బహార్ పేట సర్వేనెంబర్ 804లో దళితులకు సంబంధించిన స్మశాన స్థలంలో కొందరు ఆక్రమించుకొని దళితుల స్మశాన వాటికలో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో సిపిఐ ఎం పోరాట ఫలితంగా 2014లో దళితుల స్మశాన వాటికను అట్టి భూమిని కొలతలు వేయించి కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్వో ఆర్డీవో గారు సర్వే చేసి ఈ భూమి ప్రభుత్వ దళితుల స్మశాన వాటికని బౌండరీలు చేయడం జరిగింది అట్టి స్థలంలో ఎలాంటి మరమ్మతులు చేయవద్దని స్మశాన వాటిక స్థలమని బోర్డు ప్రభుత్వమే పెట్టినది. ఆ బోర్డులను తొలగించి హౌసింగ్ బోర్డ్ ఆనుకొని ఉన్న కొంత భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారు కలెక్టర్ గారు స్పందించి వెంటనే కమిషనర్ గారిని పిలిచి వాటిని తొలగించాలని ఆదేశించడం జరిగింది. ఆక్రమించుకున్న వారిపై అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారు తెలియపరచడం జరిగింది చేయని పక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య బందెల ఎల్లయ్య వనం రాజు బర్ల వెంకటేష్ వోల్దాస్ అంజయ్య వల్దాస్ వెంకటేష్ చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## పసిపాపను హత్యా చేసినదపెత్తందారులను
# వెంటనే అరెస్టు చేయాలి

- అత్యానేరం కేసు పెట్టాలి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ చట్టం వర్తింపు చేయాలి
- ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి
- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి
- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి ఫిబ్రవరి 23(వార్తా వేదిక సూర్య)



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర గ్రామ బాధిత కుటుంబాలం కీర్తి ,మౌనిక, గణేష్ చంద్రకళ వారికి న్యాయం జరగాలని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18వ తేదీన కుమ్మేర గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతరవెళ్లిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన పెత్తందారులు అ కారణంగా కీర్తి కుటుంబపై దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో రెండు నెలల పసిపాప మరణించింది. గణేష్ ని తీవ్రంగా దాడికి పాల్పడ్డారు మహిళలను నాన్న బూతులు తిడుతూ వారిపై కూడా దాడి చేశారు . విచక్షణ రహితంగా దాడి చేసిన పెత్తందారులైన శ్రీనివాస్ రెడ్డి,తుక్కరం రెడ్డి,(సర్పంచ్ ) సతీష్ రెడ్డి,మదుసుదన్ రెడ్డి,కన్నెరెడ్డీ, సతీష్ రెడ్డి,నరేష్, పై నిందుతులను వెంటనే అరెస్టు చేయాలని నాంపల్లి చద్రమౌళి డిమాండ్ చేశారు. ఆరురోజులులైన ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ బాధితకుటుంబాన్ని పరామర్శించకపోవడాన్ని చూస్తుంటే అనేక అనుమానాలు తావిస్తుందని కేసుని తప్పుదారు పట్టడానికి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు కుట్ర చేస్తున్నారని ఈసందర్భంగా అన్నారు. కావున ముఖ్యమంత్రి జోక్య చేసుకోని. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని నిందితులపైన అత్యానేరం కేసు పెట్టాలి. అట్రాసిటీ వర్తింపజేయాలి, ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటు చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజల సమస్యలను
# పరిష్కరించడమే నా లక్ష్యం

**మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 23(వార్త వేదిక సూర్య)

ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని సీతాఫల్మండి డివిజన్ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల అన్నారు. సోమవారం చిలకలగూడ బడి మజీద్ ప్రాంతంలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు ఆమె వెంటనే స్పందించి జలమండలి అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.మజీద్ సమీపంలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో కావడానికి గల కారణాలను అధికారులతో చర్చించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రంజాన్ మాసం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.ప్రాంత ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ సామల హేమ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్, బిఆర్ఎస్ నాయకులు జహంగీర్, స్థానికులు, తదితరులున్నారు.










# నాగర్ కర్నూల్ కుమ్మెర మల్లన్న జాతరలో అమానుషం

- రెండు నెలల చిన్నారిని కాలితో తన్నిన దుర్మార్గుడు
- తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి

మహేశ్వరం, ఫిబ్రవరి 23, వార్త వేదిక సూర్య

కొమ్మెర మల్లన్న జాతరలో అమానుష్యం కుటుంబంపై దాడి చేసి, రెండు నెలల చిన్నారిని కాలుతో తన్ని ప్రాణాన్ని బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నిర్వాహకులు బాధితులు ఫిర్యాదు చేయడానికి వెళ్తే, నిందితులు కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర కుల వ్యక్తులని కంప్లైంట్ తీసుకోని పోలీసులు తక్కువ జాతి వారని బీసీ కుటుంబాన్ని గుడిలోకి అనుమతించని నిర్వాహకులు ప్రశ్నించగా కుటుంబంపై దాడి చేసిన సర్పంచ్, నిర్వాహకులు.. దాడిలో రెండు నెలల చిన్నారి మృతి,నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో అమానుష ఘటన మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసిన నిర్వాహకులు తుకారాం రెడ్డి, ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి కన్నిరెడ్డి, కుఫేందర్ రెడ్డి, మరికొందరు దేవుడి దర్శనం చేసుకోకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించినందుకు చాకలి చంద్రకళను, ఆమె కొడుకు గణేష్‌ను, కోడలిని, కూతురిని బూతులు తిడుతూ దారుణంగా కొట్టిన అగ్ర కుల నిర్వాహకులు రెండు నెలల చిన్నారి మొహం చూసైన తమను వదిలేయమని వేడుకోగా.. చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులు తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి నిర్వాహకులపై ఫిర్యాదు చేయడానికి వెళ్తే, తిరిగి బాధితులనే బెదిరించిన నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ పోలీసులు కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర కుల వ్యక్తులని పోలీసులు ఫిర్యాదు తీసుకోవడం లేదని, తమకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని బాధితుల ఆవేదన..!

బాధితుల వివరాలు
సాకలి గణేష్
గ్రామం కుమ్మేర
జిల్లా నాగర్ కర్నూల్
9100391898.

## పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల వినతులు
# స్వీకరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నేరుగా బాధితుల వినతులను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుతో విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది పిర్యాదుదారులు తమ వ్యక్తిగత, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు మరియు ఇతర ఫిర్యాదులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా ఉన్నతాధికారులను కలుసుకొని తమ సమస్యలను వెల్లడించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఫాలోఅప్ చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధితులు ఎలాంటి



భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం
# దేశ ప్రయోజనాలకు విరుద్ధం




- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి
- యూరియా యాప్‌ను తొలగించి పాత విధానంలోనే సరఫరా చేయాలి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య)

భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధమని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అమెరికా విధించిన సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం గట్టి వైఖరి అవలంబించలేదని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిందన్నారు. సోమవారం నల్లగొండ లోని పార్టీ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్ లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని ధోరణి, లొంగుబాటు రాజకీయాల వల్ల వాణిజ్య ఒప్పందం దేశానికి అగ్నిపరీక్షగా మారిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కారణంగా దేశీయ పరిశ్రమలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ముఖ్యంగా రైతులు మరియు చిన్న వ్యాపారులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దిగుమతులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్‌పిటీసీ ఎన్నికల్లో అధిక స్థానాల్లో పోటీ చేసి విజయాలు సాధించే దిశగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ మంచి విజయాలు సాధించిందని, అదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో కూడా అధిక స్థానాలు కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ సాగు కోసం రైతులకు సబ్సిడీపై అందించే యూరియా యాప్ విధానం అమలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యూరియా యాప్‌పై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో ఎరువులు పొందడంలో రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని పాత విధానంలోనే పారదర్శకంగా, అక్రమాలకు తావు లేకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశానికి పబ్బు వీరాస్వామి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఉజ్జని యాదగిరిరావు, బొల్లురి నర్సింహ, బంటు వెంకటేశ్వర్లు, తీర్పారి వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,**
**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 23(వార్త వేదిక సూర్య):

డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం





ఎర్రారం గ్రామంలో మల్లేష్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రామ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గాయత్రి యజ్ఞం

**హిందూ సంప్రదాయ ప్రకారం వివాహ సంస్కారం**

దేవరకొండ, ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):



గాయత్రి పరివార్ కొండ మల్లేపల్లి ఆధ్వర్యంలో ఎస్వీ కాంప్లెక్స్ లోని ప్రజ్ఞాపీఠ్ వద్ద ఏకకుండీ గాయత్రీ యజ్ఞాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ క్రాంతి కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ళ అశోక్ మాధవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా దంపతులకు హిందూ సంప్రదాయ ప్రకారం వివాహ వార్షికోత్సవ సంస్కారాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు దంపతులిద్దరికీ పూలమాలలు వేయించి గాయత్రి యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయత్రీ మాతకు పండిత శ్రీరామ చర్మ ఆచార్యుల వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువు గారి ఆశీర్వాదం మాత గాయత్రీ దేవి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ సందర్భంగా నిర్వాహకులు ఆశీర్వదించారు. భార్య భర్తల పవిత్ర బంధం అన్యోన్యంగా ఉండాలన్నారు. మన భారతదేశ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం హిందూ ధర్మం ప్రకారం ప్రతి ఒక్కరికి జన్మదిన సంస్కారం వివాహ వార్షికోత్సవ సంస్కారం ఉచితంగా నిర్వహిస్తామన్నారు. హిందూ భక్తులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాయత్రి యజ్ఞం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ పరివార్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు


## ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాం

**ఎన్.టిపి.ఏ.డి.డి.ఓ.ఏశ మల్ల గురువయ్య**



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )

ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో తన తల్లిదండ్రుల పేరు మీద పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఎన్. టిపి.ఏ . డి. డి. ఓ.ఏశ మల్ల గురువయ్య తెలిపారు. దేవాలయాల్లో భక్తులు కూర్చునేందుకుహానల్లగొండ పట్టణంలోని పానగల్హారోడ్లో గల ఎల్లమ్మ దేవాలయంహా శ్రీరామ్ నగర్ కాలనీలోనిహాఆంజనేయ స్వామి దేవాలయం తో పాటు నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ని గ్రామపంచాయతీ కార్యాలయానికి, శివాలయానికి, ఎస్సీ కాలనీకిహాసోమవారంహాసిమెంట్ బెంచీలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోహా దేవాలయాలకు వచ్చే భక్తులు కూర్చునేందుకు సిమెంట్ బెంచ్ లను బహూకరించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో కూడా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంహాపలు ప్రాంతాల్లో సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందనిహా భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.






# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

- శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి
- ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి
- శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):

ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం దాసరి నెమిలిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 39వ బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ షేక్ రఫియాబషీర్, మాజి కో- అప్షన్ సభ్యులు జంగిర్, ఉప సర్పంచ్ రాం రెడ్డి,గంగిడి నరేందర్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణ్, రామచంద్రం, బషీర్, శ్రీధర్,



హనుమంత్, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల



సికింద్రాబాద్, ఫిబ్రవరి 23(వార్త వేదిక సూర్య)

వారసిగూడకు చెందిన శివ ప్రసాద్ బూత్ కార్యకర్త ఇటీవల ఆయన కాలికి గాయం కావడంతో ఇన్ఫెక్షన్ ఏర్పడి, చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేరి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స పూర్తిచేసుకుని ప్రస్తుతం ఆయన డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల వెంటనే శివ ప్రసాద్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.అనంతరం... సీతాఫలమండి లోని ఓ ఇంటిపై చెట్టు కొమ్మ విరిగి పడటంతో ఇంటి పైకప్పు రేకులు దెబ్బతిన్న ఘటన చోటుచేసుకుంది. ఆకస్మికంగా జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఇంటి యజమానులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



కొండ మల్లేపల్లి గ్రామ14 వార్డు అబ్బనోని గూడెంలో గ్రామస్తులను ఆహ్వానం మేరకు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ అబ్బానోని గూడెం ను సందర్శించడం జరిగింది. పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైల్ల పెద్ద వెంకటయ్య. వల్లయ్య, నర్రా కృష్ణయ్య, కామెరె వెంకటయ్య, జెల్ల దేవేందర్, శేఖర్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

-దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య)






# ఆరంఘర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆందోళన

### రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్టుపై తీవ్ర నిరసన

మైలర్ దేవ్ పల్లి, 23 ఫిబ్రవరి ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్ ఆరంగర్ చౌరస్తా వద్ద సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి హాజరై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావును అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని విమర్శించారు. అలాగే కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి జరగడం తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ నిర్వహణలో విఫలమై, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ అరెస్టులకు పాల్పడు తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేయడం చేతకాక రాజకీయ ప్రత్యర్థులను వేధింపులకు గురిచేస్తోందని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. హిందూ దేవాలయాలు, హిందువులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్టు సహా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులపై నమోదవుతున్న కేసులు, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్, శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కొమురయ్య, జోగి రవి, సంతు గౌడ్, పాండు యాదవ్, రావుల భాస్కర్, బబ్లు, నవారు మురళి, విజయ్, అమర్, వెంకటేష్, హరికృష్ణ, స్వామి, పవన్, సాయి, మధుసూదన్, చిన్న ఉదయ్, వెంకటరెడ్డి, వాసు, రామారావు, సత్యనారాయణ, శ్రీనివాస్, వినయ్, రాజు, బాబు, సందీప్ తదితరులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలీసెట్ ద్వారా ప్రవేశాలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రు లకు సాంకేతిక విద్య ప్రాముఖ్యత, పాలీసెట్ ద్వారా ప్రవేశాలు, ఉద్యోగ అవకాశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు నల్గొండ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సి. హెచ్. నరసింహ రావు ఆదేశాల ప్రకారం రెసిడెన్షియల్ హైస్కూల్, సర్వేలు పలివెల హైస్కూల్, ఎస్ .ఎస్ ఆర్ ప్రైవేట్ హైస్కూల్, మునుగోడు ప్రభుత్వ హైస్కూల్, మునుగోడు బోడంగిపర్తి హైస్కూల్, చండూర్ హైస్కూల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మీసాల సైదులు, హెడ్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ సెక్షన్ ఉ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి, లెక్చరర్స్ పిట్టలా నరసింహ, నకేరేకంటి సైదులు, ఆనంద్ తో కలిసి విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో సమావేశమై సాంకేతిక విద్యపై సమగ్ర వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతి పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టల్ వసతి ఉండాలని, పాలీసెట్ ఫీజు తగ్గించాలని అభిప్రాయపడ్డారని మీసాల సైదులు తెలిపారు. ఈ అంశాలను మా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన





హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు ఉద్యోగ సంఘాలు హాస్టల్ వసతి అంశాన్ని ప్రస్తావించాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎస్ సి , ఎస్ టి విద్యార్థులకు పాలీసెట్ ఉచితంగా అందించేందుకు మా సంఘం తరపున ప్రతిపాదనలు చేయనున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మునుగోడు పూర్వ విద్యార్థులు అయిన పిట్టలా నరసింహ (1988 బ్యాచ్), నకేరేకంటి సైదులు (2004 ఎస్ ఎస్ సి బ్యాచ్) లను మునుగోడు ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శిలార్మియగూడెం గ్రామానికి చెందిన, తిప్పర్తి హైస్కూల్ (1984--85 బ్యాచ్) పూర్వ విద్యార్థి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు చంద్రం మీసాల సైదులు ను ను మునుగోడు లో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ..మీసాల సైదులు తిప్పర్తి పాఠశాల పూర్వ విద్యార్థి అని, హైస్కూల్ రోజుల్లో జనరల్ సెక్రటరీగా పనిచేశాడని, ధైర్యవంతుడైన విద్యార్థి నాయకుడిగా అందరి అభిమానాన్ని పొందాడ ని సిబ్బంది కి, విద్యార్థులకు పరిచయం చేశారు. మా పాఠశాలకు తిరిగి వచ్చి సాంకేతిక విద్య పై అవగాహన కల్పించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మీసాల సైదులు మాట్లాడుతూ..1984 ఎస్ ఎస్ సి బ్యాచ్‌లో చదివిన రోజుల్ని, అప్పటి అనుభవాలను విద్యార్థులతో పంచుకుని, కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు సాధ్యమని, సాంకేతిక విద్య ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వారికి ప్రోత్సాహం ఇచ్చారు. నా పాఠశాలలో మళ్లీ అడుగుపెట్టి విద్యార్థులతో మాట్లాడటం నా జీవితంలో గర్వకారణమైన, మరపురాని క్షణంగా నిలిచింది అని వారు అన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, పెన్సిళ్ల వితరణ

### దాతల ఉదారతను చాటుకున్న సిద్ధేశ్వరప్ప, గౌరీ శంకర్

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 23 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తూ దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. హనుమాన్ నగర్ మండల పరిషత్ పాఠశాల, బుద్వేల్ మండల పరిషత్ పాఠశాల





మరియు జి.పి.ఎస్ రాజేంద్రనగర్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు



దాతలు సిద్ధేశ్వరప్ప మరియు గౌరీ శంకర్ ప్లేట్లు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు విద్యార్థులందరికీ భోజన ప్లేట్లు మరియు పెన్సిళ్లను అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేసిన దాతల పెద్ద మనసును ఉపాధ్యాయ బృందం కొనియాడారు. తమ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతగా ఎంపీపీఎస్ బుద్వేల్ పాఠశాల తరఫున దాతలు సిద్ధేశ్వరప్ప, గౌరీ శంకర్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సేవా కార్యక్రమంలో ఎంపీపీఎస్ బుద్వేల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగ, ఉపాధ్యాయులు జగన్మోహన్, కృష్ణ, డి. రాఘవేందర్ రెడ్డి, సి.ఆర్.పి రమేష్, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- సర్పంచుల, అధికారుల వేధింపులు ఆపాలి
- మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- సిఐటియు నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య )

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం మండల అభివృద్ధి అధికారి యాకూబ్ నాయక్‌కు కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ..ఇటీవల ఎన్నికలలో గెలిచిన కొత్త సర్పంచులు గ్రామపంచాయతీ కార్మికులను తొలగిస్తున్నామని పని నుండి ఆపి వేధింపులకు గురి చేస్తున్నారని, నవంబర్ డిసెంబర్ పెండింగ్ వేతనాలు ఇంత వరకు ఇవ్వలేదని వేతనాలు అడిగితే సర్పంచులు ఇస్తారని కార్యదర్శులు దాట వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత జీతాలు కార్యదర్శులు బాధ్యత తీసుకొని ఇప్పించాలని కార్యదర్శులను కోరారు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను ఎన్నికలలో మీ కుటుంబ సభ్యులు మాకు ఓట్లు వేయలేదని ప్రత్యర్థులకు మద్దతు ఇచ్చారని తప్పుడు ప్రచారంతో కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చని వారిని తొలగిస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని ఆపే విధంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి సర్క్యులర్ జారీ చేసిన ఏమాత్రం మార్పు లేదని అన్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచ్ లే గెలవగానే తొలగిస్తామని వేధించడం బెదిరించడం ఏ రకమైన న్యాయమనీ, కార్మికుల పైన కాకుండా గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని, కార్మికులకు రావలసిన బట్టలు, సబ్బులు, నూనె, చెప్పులు ఇవ్వాలని సర్పంచ్లను కోరారు. ఆన్లైన్లో లేని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్లో చేర్చాలని, కార్మికులందరికీ 10 లక్షల రూపాయల పోస్టల్ బీమా గ్రామపంచాయతీ నిధుల నుండే కట్టాలని, ట్రాక్టర్ నడిపే డ్రైవర్లకు డ్రైవింగ్ నేర్పించి లైసెన్సులు ఇప్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తూ, అర్హత కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు కనీస వేతనం 26000/-అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం వెంటనే రద్దు చేయాలని, అర్హత కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి యాదయ్య, లింగస్వామి, రవి, యాదయ్య, సాయికుమార్, మల్లయ్య, శంకరయ్య, నాగమణి, సమీనా, భీమయ్య, రేణుక, సైదమ్మ, సుధాకర్, లక్ష్మయ్య వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యం

- నల్లగొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి
- దేవరకొండ నియోజకవర్గం కొండమల్లెపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



దేవరకొండ ఫిబ్రవరి 23(వార్త వేదిక సూర్య):

దేవరకొండ నియోజకవర్గ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు మండలాల కమిటీల బలోపేతమే లక్ష్యం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈరోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే మన తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ అతిథులుగా పొలంపల్లి అశోక్ కుమార్ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్ కుమార్ కాణిపాకం బోర్డు మెంబర్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడురాఘవులు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. కీలక నిర్ణయాలు – మండల కమిటీల నియామకం పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల ఆదేశానుసారం, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన అధ్యక్షులు, కార్యదర్శులు మరియు మండల కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ ఈ సమావేశంలో జరిగింది. ఎంపిక చేసిన సభ్యుల జాబితాను మరియు ప్రతిపాదనలను తుది ఆమోదం కోసం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారికి నివేదించడం జరుగుతుంది. అధిష్ఠానం నుండి అనుమతి రాగానే త్వరలోనే అధికారికంగా మండల కమిటీలను ప్రకటించనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రమేష్,డాక్టర్ విజయ్ కుమార్,సీత సీతారాములు, ఏలేటి నరసింహ,గడ్డం శ్రీధర్, బోడ ధనయ్య, దోటీ సంతోష్, శ్రీధర్ సేటు, కనకచారి , గిరి , సక్రూ నాయక్, టిఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 269
వార్త వేదిక సూర్య
హైదరాబాద్ మంగళవారం, ఫిబ్రవరి 24, 2026



# రాజ్ పక్కనుంటే..

## ఎంతకాలమైనా పనిచేస్తుంటా: సామ్

నాగచైతన్యతో విడాకులు, మయోసైటీస్ వ్యాధితో పోరాటం.. తర్వాత కోలుకుని మళ్లీ కొత్త జీవితం మొదలుపెట్టారు స్టార్ హీరోయిన్ సమంత. సినిమాలు, సిరీస్‌లతో బిజీ అయ్యారు. నిర్మాతగానూ కొత్త కెరీర్ మొదలుపెట్టారు. అంతే కాదు కొత్తగా వివాహబంధంలోకి అడుగుపెట్టారు. గతేడాది ఆమె దర్శకుడు రాజ్ నిడుమోరును వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో నందినీ రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' సినిమా చేస్తోంది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'వివాహ బంధం నుంచి బయటకు వచ్చాక నాకు నేను చాలా దగ్గరయ్యాను. ఆ సమయంలో ఎదుటివారిని నమ్మడం, మరో వ్యక్తిపై ఆధారపడటం సాధ్యం కాదేమో అనిపించింది. ఎందుకంటే ప్రేమ, స్నేహం పూర్తిగా అంగీకరించే స్థితిలో, అంత బలంగా నేను లేను. కానీ రాజ్ నిడుమోరుతో పరిచయం నాలో మార్పు తీసుకొచ్చింది. సూర్యోదయాన్ని ఆస్వాదించటం, ధ్యానం చేయటం, నాతో నేను ఎక్కువసేపు గడపడం. రాజ్‌తో పరిచయం లేనప్పుడు ప్రతి రోజు నేను ఇలాగే ఉండేదాన్ని. ఇద్దరం కలిసే అన్ని పనులు చేయాలనుకుంటాం. కలిసి పనిచేయడం, కలిసి ఆడటం, కలిసి వ్యాయామం చేయటం, కలిసే బయటకు వెళ్లడాన్ని ఎక్కువగా ఇష్టపడతాం. నటనలోనూ నాలో మార్పు గమనించవచ్చు. మార్టిన్ స్కోర్సెస్, లియోనార్ డికాప్రియో ఇంకా పనిచేస్తూనే ఉన్నారు. రాజ్ నిడుమోరు నా పక్కన ఉన్నంతకాలం నటిగా ముందుకు వెళ్తూనే ఉంటాను' అని సమంత అన్నారు.

## సినీ వార్తలు




## ఆసక్తికరంగా 'తాయ్ కిళవి' ట్రైలర్

రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'తాయ్ కిళవి'. ఇందులో రాధిక వృద్ధురాలి పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఆ ఆమె లుక్ ఆకట్టుకుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకుడు. హీరో శివ కార్తికేయన్ నిర్మాత. సింగమ్ పులి, అరుళ్ దాస్, బాల శరవణన్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారుచిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫిబ్రవరి 27న తమిళంలో విడుదల కానుంది. సోమవారం ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.

## మాజీ బాయ్‌ఫ్రెండ్ సీక్రెట్స్ గురించి చెప్పిన మృణాల్



హిందీతో పాటు తెలుగువారికీ సుపరిచితమైన మృణాల్ ఠాకూర్ నటించిన తాజా చిత్రం దో దీవానే షహర్ మే శుక్రవారం జనం ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు ముందు హీరో సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె విశేషంగా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఆ సమయంలో మృణాల్ ఠాకూర్ చెప్పిన మాజీ బాయ్ ఫ్రెండ్ ముచ్చట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సహజంగా బాలీవుడ్ అందాల ముద్దుగుమ్మలు తాము రిలేషన్‌లో ఉన్నప్పుడు ఆ విషయాన్ని చెప్పరు కానీ బ్రేకప్ అయిన తర్వాత మాత్రం గత కాలపు ప్రేమ ముచ్చట్లను కథలు కథలుగా చెబుతుంటారు. మృణాల్ ఠాకూర్ సైతం అందుకు మినహాయింపు కాదు. తన కెరీర్ ప్రారంభంలో స్కాండినేవియన్‌కు చెందిన ఓ బాయ్ ఫ్రెండ్ ఉండేవాడని, అయితే అతనికి చాలా ఇన్ సెక్యూర్డ్ ఫీలింగ్ ఉండేదని మృణాల్ ఠాకూర్ తెలిపింది. మృణాల్ ఠాకూర్ అప్పట్లో హృతిక్ రోషన్ మూవీ సూపర్ 30లో నటించింది. అలానే ఆ తర్వాత షహీద్ కపూర్‌తో జెర్సీలో యాక్ట్ చేసింది. వీరిద్దరినీ చూసి తన బాయ్ ఫ్రెండ్ చాలా జెలసీ ఫీలయ్యేవాడని, వాళ్ళలాగా హ్యాండ్సమ్‌గా కనిపించడానికి బాగా వర్కౌట్స్ చేసేవాడని మృణాల్ తెలిపింది. అందులో భాగంగా ఆ బాయ్ ఫ్రెండ్ ఏకంగా పదిహేను నుండి పదిహేడు కేజీల బరువు కూడా తగ్గిపోయాడని చెప్పింది. తాను లాంగ్ డిస్టెన్స్ రిలేషన్‌లో ఉండటం వల్ల వర్క్‌పై ఫోకస్ పెట్టగలిగేదాన్నని, అది ఒక రకంగా మంచిదే అయ్యిందని ఆమె తెలిపింది. ఇన్ సెక్యూరిటీతో వర్కౌట్స్ చేసి బాగా బరువు తగ్గిన ఆ స్నేహితుడు ఆ తర్వాత వాటిని ఆపేయడంతో ఏకంగా ఇరవై కేజీల బరువు పెరిగాడని చెప్పింది. తానెప్పుడూ అతన్ని బరువు తగ్గమని చెప్పలేదని, అలానే కండలు ఉంటేనే తాను స్నేహం చేస్తానని కూడా అనలేదని మృణాల్ స్పష్టం చేసింది.



## ఓటీటీలోకి 'ఓం శాంతి శాంతి శాంతి:'

తరుణ్ భాస్కర్(Tharun bhasker), ఈషా రెబ్బా (Eesha rebba) జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' (Om Shanti Shanti Shantihi). ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. గోపరాజు రమణ, బ్రహ్మాజీ, సురభి ప్రభావతి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. మార్చి 4వ తేదీ నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఆహా ఓ పోస్టర్‌ను ఈ విషయాన్నీ తెలిపింది.

**కథేంటంటే..:** ప్రశాంతి (ఈషా రెబ్బ) మధ్య తరగతి కుటుంబంలో పుట్టి బాగా చదువుకుని ఉద్యోగం చేయాలనుకునే యువతి. అయితే ఇంట్లో నియమ నిబంధనలతో ఆమెకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా చేస్తారు. ప్రశాంతి కాలేజ్ లో లెక్చరర్ తో చిన్న ప్రేమాయణం నడపడంతో సడన్ గా చదువుకు ఫుల్ స్టాప్ పెట్టించి పెళ్ళి చేయాలనుకుంటారు కుటుంబ సభ్యులు. రాజమండ్రి సమీపంలో చేపల వ్యాపారం చేసే ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్)తో ప్రశాంతి పెళ్లి జరుగుతుంది. పెళ్లి తర్వాత కూడా చదువుకోవచ్చునే అంగీకారంతో ప్రశాంతి అతనితో మూడు ముళ్ళు వేయించుకుంటుంది. అయితే పెళ్ళి తర్వాత కూడా ప్రశాంతి జీవితం తను కోరుకున్నట్లు ఉండదు. ఓంకార్ నాయుడు మాటిమాటికీ తనపై చేయి చేసుకుంటుంటాడు. ఈ పంచాయతీని కన్నవారి ముందుంచితే సర్దుకుపోవా లంటూ సలహా ఇచ్చి పంపుతారు. ఇవన్నీ తట్టుకుం టూ, సమయం రాగానే ఎదురు తిరిగి భర్తకు బుద్ధి చెబుతుంది. దానికి ఓంకార్ వేసిన ప్లాన్ ఏంటి? వీరి బంధం సుఖంగా సాగిందా? లేదా? అన్నదే మిగతా కథ.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**